సూర్య
18 వ వసంతంలోకి ...
గురువారం 27 ఫిబ్రవరి 2025 , పేజీలు 05
# అదిలాబాద్ - మంచిర్యాల


సూర్య
www.suryaa.com
★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్



# శివనామ స్మరణతో
## మారుమ్రోగిన శివలయాలు

· ఆదిలాబాదు ఉమ్మడి జిల్లా ప్రతినిధి,
సూర్య మేజర్ న్యూస్

మహా శివరాత్రిని పురస్కరించుకొని శివనాయ స్మరణతో శివలయాలు బుధవారం ఉదయం నుండే భక్తులతో కిటకిటలాడాయి. శివునికి అత్యంత ప్రీతి పాత్రమైన రోజుగా భావించిన ప్రజలు పెద్ద సంఖ్యలో దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా గోదావరిలో స్నానాలు ఆచరించి దేవాలయాలో పూజలు చేయడానికి పెద్ద సంఖ్యలో భక్తులు క్యూలైన్‌లో వేచి ఉండాల్సి వచ్చినప్పటికి ఏలాంటి ఇబ్బందులు పడకుండా దర్శనం చేసుకోవడం చేశారు.




### ఎం. ఎల్. సి. ఎన్నికల
# పోలింగ్ కొరకు సర్వం సిద్ధం

**- జిల్లా ఎన్నికల అధికారి,**
**కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,ఫిబ్రవరి 26, సూర్య మేజర్ న్యూస్ :** మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్–కరీంనగర్ నియోజకవర్గాల పట్టభద్రులు,ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నికలలో భాగంగా ఈ నెల 27న పోలింగ్ నిర్వహణ కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణలతో కలిసి జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడుతూ శాసనమండలి సభ్యుల ఎన్నికల పోలింగ్ ఈ నెల 27వ తేదీ ఉదయం 8 గం.ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు జరుగుతుందని, ఇందు కొరకు ర్యాండమైజేషన్‌లో కేటాయించిన ప్రకారంగా ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లాలో 60 మంది ప్రిసైడింగ్ అధికారులు,181 మంది పోలింగ్ అధికారులు, 25 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించడం జరిగిందని తెలిపారు. పోలింగ్ రోజున పట్టభద్రుల ఎన్నికలో 19 వేల 41 మంది పురుషులు,11వేల880 మంది మహిళలు, ఉపాధ్యాయుల ఎన్నికలో 999 మంది పురుషులు, 665 మంది మహిళలు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని,జిల్లాలో ఉపాధ్యాయ ఎం.ఎల్.సి.ఎన్నిక కొరకు 18 పోలింగ్ కేంద్రాలు, పట్టభద్రుల ఎం.ఎల్.సి. ఎన్నిక కొరకు 40 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఇందులో 8 కామన్ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు.ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు,సిబ్బంది తమ విధులు బాధ్యతాయుతంగా నిర్వహించాలని,జిల్లాలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వేలాల మల్లికార్జున స్వామి ఆలయం సందర్శించిన రామగుండం సీపీ

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ జైపూర్ మండలం వేలాల మల్లికార్జున స్వామిని మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్,లతో కలిసి బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా వేలాల జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. జాతరకి వచ్చిన భక్తులు వంట వండుకోవడానికి వెలిగించిన పొయ్యిలు వంట అయిపోగానే వెంటనే ఆర్పీ వేయాలి. అదేవిదంగా బోనాలు వండి దీపాలు పెట్టడం జరుగుతుంది చుట్టూ ఎండిన గడ్డి ఎండిన ఆకులు ఉన్నాయి అనుకోని ప్రమాదం జరిగే అవకాశం ఉంది గనుక జాగారం ఉండేవారు



తప్పకుండా తెలివితో ఉండి దీపాలను గమనిస్తూ ఉండాలని, ఈ విషయంలో ప్రజలు కూడా సహకరించాలని ఆయన భక్తులకు ,ప్రజలకు సూచించారు. ఆలయంలో దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి వరుస పద్ధతిలో అనుమతించడం జరుగుతుందని, దర్శనంకి వచ్చి వెళ్లే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని, ప్రజలు, భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవుని శీఘ్రదర్శనం జరిగింది అని ఒక మంచి అనుభూతితో ఆనందంగా వెళ్లే లాగా చూడాలి అని అధికారులకు సూచించారు. వాహన రాకపోకలకు ఇబ్బంది లేకుండా పార్కింగ్ నిర్వహించడం జరిగిందని, తిరిగి వెళ్లే వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కాకుండా చూడాలని అధికారులకు సూచించారు అన్నారు.ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు,ఏఆర్ఏసీపీ ప్రతాప్,సీఐ శ్రీరాంపూర్ వేణు చందర్, ఆర్ ఐ సంపత్, ఎస్ఐ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సామాగ్రి సెంటర్ ను పరిశీలించిన

## - జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి రాజర్షి షా

**ఆదిలాబాద్ ఫిబ్రవరి 26, సూర్య మేజర్ న్యూస్**

పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లా కేంద్రంలోని టెక్నికల్ ట్రైనింగ్ డెవలప్మెంట్ సెంటర్ లో పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రం లో ఏర్పాటు చేసిన



ప్రతీ కౌంటర్లను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్న నేపధ్యంలో పోలింగ్ విధులు నిర్వహించడానికి కేటాయించిన సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతున్నదని పేర్కొన్నారు పోలింగ్ స్టేషన్ల వారీగా ఎన్నికల సామగ్రి పంపిణీకి కౌంటర్లు ఏర్పాటు చేసి పోలింగ్ సిబ్బందికి ఏలాంటి ఇబ్బందులు కలగకుండా సామగ్రిని పంపిణీ చేయడం జరుగుతున్నదని అన్నారు డిస్ట్రిబ్యూ షన్ సెంటర్లో తాగునీటి వసతి, భోజన వసతి కల్పించడం జరిగిందనీ, ఎన్నికల సిబ్బంది సామగ్రితో వారికి కేటాయించిన పోలింగ్ స్టేషన్కు వెళ్లేందుకు వాహనాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు బ్యాలెట్ బాక్స్ లు తరలించేందుకు 6 క్లోస్డ్ బాడి వెహికల్స్ లో జీపీఎస్ డివైస్ అమర్చడం జరిగిందనీ, దీనివలన వెహికల్స్ గమ్యమార్గం లో ఎక్కడ ఉన్నాయో తెలుస్తుందని ఆన్నారు.ఈనెల 27 న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సి ఎన్నికలు, ప్రభుత్వ, ఎన్నికల సంఘం ఆదేశాలు, సూచనల మేరకు పక్కాగా అమలు చేస్తూ ఎన్నికల నిర్వహణకు సిద్ధం అయినట్లు ఆయన తెలిపారు.జిల్లాలో మొత్తం (39) పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మొత్తం 16,528 మంది ఓటర్లు జిల్లాలో ఉన్నారని తెలిపారు.ఎన్నికల సంఘం సూచనల మేరకు ఎన్నికల కేంద్రాలలో సీసీ కెమెరాలు, త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, పారిశుద్ధ్యం తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని,రవాణా,భద్రత, వైద్య, తదితర సౌకర్యాలు కల్పించడం జరిగిందనీ ఆన్నారు.డిస్టిబ్యూషన్ అనంతరం వారి వారి పోలింగ్ కేంద్రాలకు వెళ్ళడం జరుగుతుందనీ ఆన్నారు.ఇందులో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్ డి ఒ వినోద్ కుమార్, ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్, తహసీల్దార్లు, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని

# సందర్శించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్,ఫిబ్రవరి26,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికల ఎన్నికల నిర్వహణ



కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం జిల్లా కేంద్రంలోని ఎన్టిఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని నిర్మల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం సందర్శించారు. ఎన్నికల పంపిణీ కేంద్రంలో ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రూట్ల వారిగా ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రాలను పరిశీలించి ఆయా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన సిబ్బందికి పలు కీలక సూచనలు జారీ చేశారు. ఎన్నికల అధికారులు అంతా అందుకున్న పోలింగ్ సామాగ్రిని ఒకటికి రెండుసార్లు జాగ్రత్తగా సరిచూసుకోవాలన్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, నిర్ణిత సమయానికి పోలింగ్ కేంద్రానికి చేరుకొని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వసతులు అన్నింటిని సరి చూడాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఏజెంట్లకు, సిబ్బందికి సెల్ ఫోన్లు అనుమతి లేదన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాలు, ఓటర్లకు సూచనలు తెలిపేలా పోస్టర్లను అతికించాలన్నారు. ఎన్నికల విధుల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే పై అధికారులకు సమాచారం అందివ్వాలి అన్నారు. కాగా, జిల్లాలో 46 పోలింగ్ కేంద్రాలలో గురువారం ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఓటింగ్ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న ప్రతి ఓటరు ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అదనపు ఎస్పీ లు రాజేష్ మీనా, ఉపేంద్ర రెడ్డి, ఆర్డీఓలు రత్నాకళ్యాణి, కోమల్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది ఉన్నారు.



## నేడే పోలింగ్

# - పోలింగ్‌కు సర్వం సిద్ధం

## - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాదు ,సూర్య మేజర్ న్యూస్**



ఈనెల 27 న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సి ఎన్నికలు, ప్రభుత్వ, ఎన్నికల సంఘం ఆదేశాలు, సూచనల మేరకు పక్కాగా అమలు చేస్తూ ఎన్నికల నిర్వహణకు సిద్ధం అయినట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.జిల్లాలో మొత్తం (39) పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని,(11418) మంది మేల్,( 5110) మంది ఫిమేల్, మొత్తం (16,528) మంది ఓటర్లు జిల్లాలో ఉన్నారని తెలిపారు,ఎన్నికల సంఘం సూచనల మేరకు ఎన్నికల కేంద్రాలలో సీసీ కెమెరాలు, త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, పారిశుద్ధ్యం తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని, రవాణా, భద్రత, వైద్య, తదితర సౌకర్యాలు కల్పించడం జరిగిందనీ ఆన్నారు.డిస్టిబ్యూషన్ అనంతరం వారి వారి పోలింగ్ కేంద్రాలకు వెళ్ళడం జరుగుతుందనీ ఆన్నారు.

## జిల్లాలో శాసనమండలి సభ్యుల ఎన్నిక పోలింగ్‌కు సర్వం సిద్ధం

### - జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాదు,ఫిబ్రవరి 26, సూర్య మేజర్ న్యూస్ :**

ఈనెల 27న జిల్లాలో జరగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల పోలింగ్ నిర్వహణ కొరకు పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో ఏర్పాటు చేసిన బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం నుండి వెళ్లే వాహనాలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్‌రావులతో కలిసి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎం.ఎల్ సి.ఎన్నికల పోలింగ్ ప్రక్రియ నిర్వహణ కొరకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. జిల్లాలో పట్టబద్రులు, ఉపాధ్యాయులకు సంబంధించి మొత్తం 17 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఆసిఫాబాద్, కాగజ్ నగర్ డివిజన్లలో మొత్తం 6 వేల 607 మంది ఓటర్లు ఉండగా ఇందులో 6 వేల 137 మంది పట్టబద్రులు, 470 మంది ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు 19 మంది ప్రిసైడింగ్ అధికారులు, 87 మంది ఇతర ప్రిసైడింగ్ అధికారులు,17 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో పోలింగ్ ప్రక్రియ సమర్ధవంతంగా జరిగేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ కలప రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

## - అటవీ ఎఫ్ఆర్వో గీతారాణి

**కడెం, ఫిబ్రవరి 26,సూర్య మేజర్ న్యూస్ :**

వడ్ల సంచుల మాటున అక్రమంగా తరలిస్తున్న ఫర్నిచర్ వాహనాన్ని కడెం అటవీ అధికారులు పట్టుకున్నారు. బుధవారం అటవీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కడెం మండలంలోని గంగాపూర్ నుండి ట్రాక్టర్ వాహనంలో వడ్ల సంచులు నింపుకొని అందులో లోపలి భాగంలో టేకు ఫర్నిచర్ సోఫా సెట్, బెడ్స్,డ్రెస్సింగ్ టేబుల్, డైనింగ్ టేబుల్ ను విడిగా చేసి ట్రాక్టర్ ట్రాలీ లోపల భాగంలో తరలిస్తున్నట్లు అటవీ అధికారులకు అందిన పక్కా సమాచారం మేరకు సెక్షన్ ఆఫీసర్ కింగ్ ఫిషర్ అట్టి వాహనాన్ని తనిఖీలు నిర్వహించి ఫర్నిచర్ ఉన్నట్లు గుర్తించి వెంటనే కడెం అటవీ రేంజ్ కార్యాలయానికి తరలించి ఫర్నిచర్ అంచనా వేశారు. సంబంధిత ఫర్నిచర్ 40 వేల రూపాయల వరకు ఉంటుందన్నారు. అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ను, ట్రాక్టర్ డ్రైవర్ను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసినట్లు వారు వెల్లడించారు. అక్రమంగా కలప కానీ ఫర్నిచర్ కానీ తరలిస్తే కఠిన చర్యలు తప్పవని కడెం ఎఫ్ఆర్ఓ గీతారాణి హెచ్చరించారు.థ



# ఆటో డ్రైవర్ల బతుకులు ఆగం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- ఎంసిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్.**




**బెల్లంపల్లి,ఫిబ్రవరి 26,సూర్య మేజర్ న్యూస్:**
ఎంసీపీఐయు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంసిపిఐయు పార్టీ జిల్లాసహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ రెక్కడితే డొక్కాడని నిరుపేదలు అంటేనే ఆటో డ్రైవర్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటికీ 15 నెలలు గడుస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆటో డ్రైవర్ల బతుకులు చెప్పలేని స్థితిలో మారిపోయాయి. మూల్గే నక్క పై తాటి పండు పడ్డ చందంగా మారింది. అరకొర సంపాదనతో జీవితాలు వెల్లబోస్తావుంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సులు తీసుకురావడం వల్ల ఆటో డ్రైవర్ల పరిస్థితి దయనీయంగా మారాయి, ఒకపక్క పెట్రోల్, డీజిల్ ధరల తోటే సతమతమవుతా ఉంటే కుటుంబాన్ని పోషించుకోలేక ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణాలను 50 సంవత్సరాల నుండి పైబడిన వారికి మాత్రమే ఫ్రీగా నడపాలని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆటో డ్రైవర్ అందరికీ ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వెంటనే ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలి లేనియెడల మంచిర్యాల జిల్లాలోని ఉన్న ఆటో డ్రైవర్స్ అండ్ యూనియన్ నాయకులతో ఎంసిపిఐయు పార్టీ కూడా ముందు ఉండి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, ఆరేపల్లి సతీష్, తోగారి రాహుల్,రవి,శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయలను దర్శించిన ఎంపీ గోడం నగేష్

**సారంగాపూర్, ఫిబ్రవరి 26 సూర్య మేజర్ న్యూస్**
సారంగాపూర్ మండలంలోని పలు గ్రామాల శివాలయలలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ దర్శించుకుని పూజలు



చేసారు.వీరి వెంట బీజేపీ మండల అధ్యక్షులు కాల్వ నరేష్, బీజేపీ సీనియర్ నాయకులు కరిపే విలాస్, వడ్డె రాజేందర్, బడి పోతన్న, సాదు రాంరెడ్డి, ఈర్ల విజయ్, దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పటిష్ట బందోబస్తు మధ్య ఎమ్మెల్సీ ఎన్నికలు

**- ఎస్పీ గౌష్ ఆలం**

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 26,సూర్య మేజర్ న్యూస్**
నేడు జరగబోయే ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 400 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ తెలిపారు. ఈరోజు మధ్యాహ్నం స్థానిక టీటీడీసీలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద ఏర్పాట్లను జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ స్వయంగా పరిశీలించి అధికారులకు సిబ్బందికి సూచనలు చేయడం




జరిగింది ప్రత్యేకంగా జిల్లావ్యాప్తంగా నిఘా బృందాలను ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తి అయ్యే విధంగా బందోబస్తు ప్రక్రియను పూర్తి చేసినట్లు సిబ్బందికి విధులను కేటాయించినట్లు తెలియజేశారు ముఖ్యంగా నేడు జరగబోయే పోలింగ్ నందు ఉపాధ్యాయ మరియు విద్యావంతుల ఎన్నికలలో దాదాపు 16,147 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనునట్లు తెలిపారు ఎన్నిక సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమలులో ఉంటుందని 100 మీటర్ల 200 మీటర్ల పరిధిలో ఆంక్షలు ఉంటాయని ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన గొడవలు సృష్టించడానికి చూసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది జిల్లా ఎస్పీ తెలియజేశారు పోలింగ్ కేంద్రాల వద్ద గుంపులు గుంపులుగా తిరగడం పార్టీ జెండాలను పార్టీ గుర్తులను ధరించి లోపలికి వెళ్లడం ప్రదర్శించడం లాంటివి చేయకూడదని తెలియజేశారు మొబైల్ ఫోన్లు ఎలక్ట్రానిక్ వస్తువులకు పోలింగ్ కేంద్రంలోనికి అనుమతి లేదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఆపరేషన్ బి సురేందర్రావు,డీఎస్పీలు పోతారం శ్రీనివాస్,ఎల్ జీవన్ రెడ్డి,సీఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

**- ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి.**

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 26, సూర్య మేజర్ న్యూస్:**
నేడు జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు తాండూర్ మండల కేంద్రంలోని హైస్కూల్ లో సర్వం సిద్ధం చేసినట్లు తహసిల్దార్ ఇమ్రాన్ ఖాన్ తెలిపారు. మండల వ్యాప్తంగా రెండు పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని,885 మంది పట్టభద్రులు ఓటర్లు ఉండగా,31మంది ఉపాధ్యాయులు ఓటు హక్కును గురువారం వినియోగించుకోనున్నట్లు తెలిపారు.ఓటు హక్కును వినియోగించు కునేందుకు వీలుగా ఓటరు స్లిప్పుల పంపిణీతో పాటు తగిన ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.27న ఉదయం ఎనిమిది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగనుందన్నారు.ఈనెల 26,27 తేదీల్లో ప్రత్యేక నిషేధ ఆంక్షలు విధిస్తున్నట్లు తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు పోలింగ్ కేంద్రం నుంచి 200 మీటర్ల పరిధిలో ఐదుగురికి మించి గుమిగూడకుండా నిషేధాజ్ఞలు విధించినట్లు తెలిపారు.ఓటర్లకు అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, ఒక్కో పోలింగ్ కేంద్రంలో పీవో,ఏపీవో,ముగ్గురు సిబ్బంది పోలింగ్ నిర్వహణలో విధులు నిర్వహిస్తారని తెలిపారు.

## శివనామ స్మరణతో మార్మోగిన శైవాలయాలు




**లక్ష్మణచందా, ఫిబ్రవరి 26,సూర్య మేజర్ న్యూస్.**
మహాశివరాత్రి పండగను పురస్కరించుకొని బుధవారం మండలంలోని శివాలయలు శివనామస్మరణతో మార్మోగాయి.మల్లాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో భక్తులు వేకువజాము నుండే పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు.అలాగే ప్రసిద్ధ పురాతన శివాలయం అయినటువంటి బాబాపూర్ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయానికి భక్తుకులు అధిక సంఖ్యలో పోటెత్తారు. ఉదయం నుండి సాయంత్రం వరకు వేలాది మంది భక్తులు స్వామి వారిని దర్శించుకుని, కోడెలు కట్టి మొక్కలు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు, అలాగే మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.బుధవారం రాత్రి స్వామి వారి రాథోత్సవం తో ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ కమిటీ సభ్యులు తెలపడం జరిగింది.

# అంతా శివమయం

**-తిర్యాని మండలంలోని శైవ క్షేత్రాలలో ఉదయం నుండి భక్తుల ప్రత్యేక పూజలు -మోహిందాలో క్రీడా పోటీలను ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ గౌడ్**

**తిర్యానీ ఫిబ్రవరి 26 సూర్య మేజర్ న్యూస్**
తిర్యాణి మండలంలోని శివాలయాలలో ఉదయం నుంచి భక్తుల సందడి నెలకొంది తిర్యాని లక్ష్మీ గణపతి ఆలయం, స్వయంభు మల్లికార్జున స్వామి, చెలిమెల నాగోబా శివాలయం, గుడిపేట్ సంగమేశ్వర ఆలయం, మోహింద శివాలయాల్లో ఉదయం నుండి భక్తుల సందడి నెలకొంది, శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆయా శివాలయాల్లో శివునికి కీరాభిషేకం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. చెలిమెల నా గోబా ఆలయం తో పాటు గుడిపేట్ సంగమేశ్వర ఆలయం, మోహింద శివాలయాల్లో జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న క్రీడ పోటీలను ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాజి అనిల్ గౌడ్ ఆత్రం సక్కు యూత్ ఫోర్సు అధ్యక్షులు ఆత్రం వినోద్ తో కలిసి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిత్తారి సాగర్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు పున్నం హరీష్ కుమార్, ఉపాధ్యక్షులు పులిశెట్టి రాజు,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ బొక్కెనపల్లి కిరణ్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పడిగెల అమర్, పిటిలు బ్రహ్మం, సుభాష్, శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కుర్సెంగ బాధిరావు, ఆయా ఆలయల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సిరిచెల్మా మల్లికార్జున స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు


**ఇచ్చోడ, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్**
ఇచ్చోడ మండలంలోని సిరిచల్మా గ్రామంలో గల అతి పురాతనమైన మల్లికార్జున స్వామి ఆలయంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని




ఉదయం నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులంతా ఓక్యూ పద్ధతిని అనుసరిస్తూ ఇంచు మించు రోడ్డు నుండి గుడి వరకు అతిపెద్ద వరుసలో నిలబడి మల్లికార్జున్ని దర్శనం కోసం ఎండలో నిల్చుని స్వామి పేరు స్మరిస్తూ కోనేటిలో స్నానమాచరించి మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. గుడి పూజారి,తృప్తి మహేష్ భక్తులకు అందరికీ అనుకూలంగా సహకరిస్తూ ప్రత్యేక పూజలునిర్వహించారు. ఎస్సై తిరుపతి ఆదేశం మేరకు ఏఎస్ఐ లక్ష్మీనారాయణ చారి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే గుడికి వచ్చిన భక్తులకు ఇలాంటి అసౌకర్యాలు కలగకుండా గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు నీడ కోసం టెంట్లు,త్రాగునీరు, వాహనాలు ఆపుటకు ప్రత్యేక పార్కింగ్లు, ఏర్పాటు చేశారు.

## శివ నామస్మరణతో మార్మోగిన ప్రముఖ దేవాలయాలు

**దిలావర్పూర్ 26 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**
మండలంలోని ప్రముఖ దేవాలయాలు మహాశివరాత్రి సందర్భంగా



భక్తులతో కిటకిటలాడాయి కదిలి పాపహరేశ్వరస్వామి,కాల్వ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాలు భక్తులతో జనసంద్రంగా కనిపించాయి. ఉపవాస దీక్షలతో వచ్చిన భక్తులు పప్పు పలహారాలను ప్రసాదంగా సమర్పించి తమ కోరికలు నెరవేరాలని మొక్కుకున్నారు మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ పూజారులు తెలిపారు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలను కల్పించినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు.కాల్వ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో గ్రామానికి చెందిన యువకులు స్వచ్ఛందంగా అక్కడే ఉండి భక్తులకు సేవలు అందించడంతో పలువురు వారిని ప్రశంసించారు గురువారం రోజు కదిలి పాపహరేశ్వర స్వామి ఆలయంలో ఉదయం 10 గంటల నుండి అన్నదాన కార్యక్రమం నిర్వహించినున్నట్లు కమిటీ సభ్యులు ఆలయ అధికారులు తెలిపారు.



### పత్తి కొనుగోళ్లపై సి.సి.ఐ.పై

# అనుమానాలు ఉన్నాయి

**- తెలంగాణ ప్రాంత బిజెపి కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీలు ఏం చేస్తున్నారు ?- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతులు చెప్పలేని బాధలు అనుభవిస్తున్నారు - సి.బి. ఐ.చే విచారణ జరపాలి**

**- బీఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్**

**కాగజ్‌నగర్,ఫిబ్రవరి 25,సూర్య మేజర్ న్యూస్**

పత్తి కొనుగోళ్లపై సి.సి.ఐ.పై అనుమానాలు ఉన్నాయని బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆర్ ఎస్ ప్రవీన్ కుమార్ అన్నారు.కుమురంభీం జిల్లా సిర్పూర్ కాటన్ మిల్లు వద్ద బుధవారం పత్తి రైతులను,పత్తి మిల్లుల




యాజమాన్యాలను కలిసి అక్కడి పరిస్థితులు,రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసిఐ పత్తి కొనుగోలు ఆపడం వల్ల రైతులు నష్టపోయారని,సాంకేతిక లోపాలని చెబుతూ,ప్రైవేట్ దళారులకు లాభం చేకూర్చే కుట్ర చేశారని ఆరోపించారు.సిసిఐ సాంకేతిక లోపాలు అని చెప్పడం అనుమానంగా ఉంది,అందుకే సిసిఐ కొనుగోళ్లపై సిబిఐ విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.తేమ,క్వాలిటీ వంటి కారణాలు చెప్పి, రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ,15 రోజులపాటు రోడ్లపై పడిగాపులు కాసేలా చేస్తున్నారని అన్నారు.సిసిఐ కొనుగోలు చేయకపోవడం వల్ల క్వింటాల్ కు 7421 రూపాయల బదులు, దళారులు 6500 రూ.లకు క్వింటాల్ చొప్పున కొని రైతులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం పత్తి కొనుగోలుకు సంబంధించి సిసిఐతో గానీ,కేంద్రప్రభుత్వంతో ఎందుకు మాట్లాడలేదని,వ్యవసాయశాఖ మంత్రి రైతులను ఎందుకు పట్టించుకోవడం లేదని,తెలంగాణ రాష్ట్రంలో ఇద్దరు బిజెపి కేంద్ర మంత్రులు,8 మంది ఎంపిలు,స్థానిక సిర్పూర్ ఎమ్మెల్యే కూడా ఎందుకు రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదని అన్నారు. కేంద్ర వ్యవసాయమంత్రితో మాట్లాడి, సిసిఐ మార్చి 15 వరకు పత్తి కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో,ముఖ్యంగా సిర్పూర్ నియోజకవర్గం పత్తి పంటకు పేరుగాంచిందని,కేసిఆర్ ప్రభుత్వంలో రైతులు ఎలాంటి ఇబ్బందులకు లోనుకాలేదని,రైతులు పులులు,అడవి పందులు,ఎరువులు,మందులు వంటి అనేక సమస్యలు అధిగమించి పంట పండిస్తే,ప్రైవేట్ వాళ్లకు అమ్ముకునే దుస్థితి నెలకొన్నదని అన్నారు.మార్చి 15 వరకు సిసిఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు చేయకుంటే రైతులందరం కలిసి జాతీయ రహదారిని దిగ్బంధం చేస్తాం మని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## గోదావరిలో వేలాదిమంది పుణ్యస్నానాలు కిటకిటలాడిన దేవాలయాలు

**జన్నారం, ఫిబ్రవరి 26, సూర్య మేజర్ న్యూస్ :**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం జన్నారం మండలంలోని ఆయా గ్రామాల సమీపంలో గల గోదావరి నదిలో వేలాదిమంది భక్తులు పుణ్యస్నానాలు చేశారు. చింతగూడ రాంపూర్ బాదంపల్లి కలమడుగు ధర్మారం రోటి గూడ తదితర ప్రాంతాల సమీపంలో ఉన్న గోదావరిలో జన్నారం మండలంలోని భక్తులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వేలాదిమంది భక్తులు తరలివచ్చి పుణ్య స్నానాలు చేశారు. గోదావరి సమీపంలో గల ఆయా గ్రామాల్లో ఉన్న దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. "ఓం నమశ్శివాయ" అనే నినాదాలతో ఆలయాలు మారు మ్రోగాయి. కలమడుగు గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించిన మహిళలకు బట్టలు మార్చుకోవడానికి బీఆర్ఎస్ నియోజకవర్గం ఇన్చార్జి బుక్య జాన్సన్ నాయక్ ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా బాదంపల్లి గోదావరిలో గ్రామస్తులు, మహిళలు స్నానాలు చేయడానికి షవర్స్ ఏర్పాటు చేశారు. అలాగే పండ్లు పంపిణీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి, ఎస్సై రాజవర్ధన్ లు ఎప్పటికప్పుడు ఆ ప్రాంతాలను పర్యవేక్షించారు.



# బెల్లంపల్లి పెద్దబుగ్గ ఆలయంలో పోటెత్తిన భక్తులు

**- ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ - రమ దంపతులు.**

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 26, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ శివారులో గల పెద్ద బుగ్గ శ్రీ రాజరాజేశ్వర స్వామి జాతరకు భక్తులు పోటెత్తారు. లక్షకు పైగా భక్తులు హాజరైనట్లు అధికారులు తెలిపారు. పెద్ద బుగ్గ ఆలయంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్- రమా,రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడు రేణికుంట్ల ప్రవీణ్ - జ్యోతి దంపతులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 4గంటలకు ప్రారంభమైన క్యూలైన్ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. ఈసారి విఐపి పాసులు నిలిపివేయడంతో క్రౌడ్ క్యూలైన్‌లు విపరీతంగా పెరిగిపోవడంతో వారికి ఏర్పాటు చేసిన భారీ కేడ్లలో క్యూలైన్లో దేవున్ని దర్శించుకునేందుకు భక్తులకు నాలుగు నుంచి ఐదు గంటల సమయం పట్టింది. ఉదయం 8 గంటలకే భక్తులు బారులు తీరడం అదే క్యూలైన్ సాయంత్రం వరకుకొనసాగాయి. మండుటెండను లెక్క చేయకుండా లక్ష కు పైగా భక్తులు జాతరకు హాజరై మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కోనేరులో వేలాదిమంది



భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బెల్లంపల్లి ఏసిపి ఏ.రవికుమార్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి వన్ టౌన్ బెల్లంపల్లి రూరల్ తాండూర్ సర్కిళ్ళలకు చెందిన ముగ్గురు సీఐలు ఎన్ దేవయ్య, అబ్జాలుద్దీన్, కుమారస్వామిల ఆధ్వర్యంలో దాదాపు 100 మంది పోలీస్‌సిబ్బంది బందోబస్తు విధుల్లో పాల్గొన్నారు. మహాశివరాత్రి పెద్ద బుగ్గ జాతరకు భక్తులు ఎప్పుడు ఊహించని విధంగా భారీ సంఖ్య లో లక్షకు పైగా భక్తులు హాజరయ్యారు. ఆలయ కమిటీ వారు వాహనాల పార్కింగ్ కు తగు పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయక పోవడం తోవాహనాలు గుట్ట పైకి చొచ్చుకు రావడంతో గుట్ట రోడ్డు కు ఇరువైపుల భారీ సంఖ్యలో వాహనాలలు ఆర్టీసీ బస్సులు నడి రోడ్డుపై నిలిచి పోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో రెండు గంటల పాటు ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. ఈ ట్రాఫిక్ క్లియర్ చేయడానికి పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవడంతో దాదాపు రెండు గంటలకు పైగా సమయం పట్టింది. ఈ జాతరకు ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని అసిఫాబాద్ కొమురం భీం జిల్లా, మంచిర్యాల జిల్లా, పెద్దపల్లి జిల్లాలోని రామగుండం,గోదావరిఖనిలతో పాటు మహారాష్ట్రలోని గడ్చిరోలి,చంద్రాపూర్ జిల్లాలతో పాటు తిర్యాని,వాంకిడి, రెబ్బెన, మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి, కాసిపేట, నెన్నెల, తాండూర్, భీమిని, కన్నెపల్లి, వేమనపల్లి, మందమర్రి, రామకృష్ణాపూర్, శ్రీరాంపూర్ లక్సెట్టిపేట, తదితర ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా హాజరై శివుణ్ణి దర్శించుకున్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బెల్లంపల్లి ఏసీపీ ఏ.రవికుమార్ ఆధ్వర్యంలో పోలీస్ లు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది. జాతరలో దుకాణ సముదాయాలు, తినుబండారాల స్టాళ్లు ఏర్పాటు చేశారు.

## భాది నందేశ్వర ఆలయానికి పొటేతిన్న భక్తులు

**బేల, ఫిబ్రవరి 26, సూర్య మేజర్ న్యూస్ :**

బేల మండలంలోని భాది గ్రామంలో గల పురాతనమైన నందిశ్వర ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది.ఈ ఆలయంలోని దేవత మూర్తులు శివలింగం, నంది శ్వరుడు కొలవై ఉన్నారు.ఏళ్ల చరిత్ర ఉన్న ఈ ఆలయానికి ప్రత్యేక గుర్తింపు ఉంది.భక్తులు ఇక్కడున్నా నంది శ్వరుని



రెండు చేతులతో పైకి లేపినట్లయితే తమ కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. కోరిన కోరికలు నెరవేరితే భక్తులు ఇత్తడితో తయారుచేసినా ఘంటలను,ఆవు,లేగ దూడలను కానుకలుగా సమర్పిస్తారు.ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా జూగ్నక్ వంశస్థులు సంస్కృతి సంప్రదాయం ప్రకారం నియామనిష్టాలతో పూజలు చేస్తారు.జాతర ప్రారంభనికి ముందే జూగ్నక్ వంశస్థులు చిన్న చిన్న గుడెరాలను ఏర్పాటు చేసి వారు ఎక్కడున్నా ఇక్కడ అందరు కలుసుకుని వంటవార్పు చేసుకుంటరు. మహా శివరాత్రి సందర్భంగా ఐదు రోజుల పాటు జరిగే ఈ జాతరకు మండలము నుంచే కాకుండా ఆదిలాబాద్, మహారాష్ట్ర నుంచి భక్తులు భారీగా తరలివస్తారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ పురాతనమైన ఆలయా అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరారు.

## శివరాత్రి సందర్భంగా వాంకిడి మండలంలో లడ్డు పంపిణీ

**వాంకిడి, ఫిబ్రవరి 26సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని శివాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భక్తులకు లడ్డూలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొని భక్తులకు లడ్డూలను అందజేశారు. వారు మాట్లాడుతూ, "శివరాత్రి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవడమే కాకుండా, ప్రజాసేవ కూడా మా బాధ్యతగా భావిస్తున్నాం" అని పేర్కొన్నారు.భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తి శ్రద్ధలతో శివార్చన నిర్వహించారు. శివాలయంలో ప్రత్యేక అలంకరణలు, హారతులు, అభిషేకాలు నిర్వహించగా, ఆలయ ప్రాంగణం భక్తజనసంద్రంగా మారింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుర్నులే నారాయణ, టౌన్ అధ్యక్షులు అనిల్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మహా వేడుకగా శివ పార్వతుల కళ్యాణం

**- శివనామస్మరణాలతో మార్మోగిన ఆలయాలు**

**- గోదావరి వద్ద భక్తుల తాకిడి**

**ఖానాపూర్, సూర్య మేజర్ న్యూస్ :**

మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలోని రంగపేట్, తర్లపాడ్, దిలవర్పూర్, బాదనకుర్తి, మాస్కాపూర్,



గంగయిపేట్, తదితర గ్రామాలతో పాటు , పట్టణంలోని ఆలయాలు శివనామస్మరణలతో మార్మోగాయి. పలు ఆలయాల్లో శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. కల్యాణోత్సవం తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. ఉదయం నుండి గోదావరి లో పుణ్య స్నానాలు ఆచరించి శివపార్వతులను దర్శించుకోవడానికి సందర్శకులతో ఆలయాలు కిక్కిరిశాయి. ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లో వేద పండితులు శివపార్వతుల కళ్యాణమహోత్సవం అంగరంవైభవంగా నిర్వహించారు.

## మురిమడుగులో వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ

**జన్నారం, ఫిబ్రవరి 26, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం మురిమడుగు యూత్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు అమరకొండ రాజేష్ మాట్లాడుతూ చలికి వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి శివరాత్రి పర్వదినం సందర్భంగా దుప్పట్లతోపాటు పండ్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రధాన కార్యదర్శి జాడి రాజేందర్, గొట్ల తిరుపతి యాదవ్, సలహాదారులు తుంగతుర్తి ప్రకాష్ రావు, కొండ గొర్ల లక్ష్మయ్య, కుంభాల రామన్న తదితరులు ఉన్నారు.



## ఝరి ఆలయానికి ఓరెత్తిన భక్తులు

**తలమడుగు ఫిబ్రవరి 26 సూర్య మేజర్ న్యూస్:**

శివరాత్రిని పురస్కరించుకొని, తలమడుగు మండలంలోని ఝరి పురాతన శివాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయంలో వచ్చే



భక్తులకు ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లను చేశారు, ఉదయం నుండి భక్తులు ఉపవాసంతో శివలింగాన్ని దర్శించుకుని , మొక్కులు తీర్చుకున్నారు, మధ్యాహ్నం దీక్ష దారులు , శివ భక్తులు గ్రామస్తుల ఆధ్వర్యంలో శివపార్వతుల పల్లకి ఊరేగింపు గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు ఈ కార్యక్రమాన్ని చూడ్డానికి వేలాది సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నారాయణరెడ్డి, శివారెడ్డి, దుర్వ నగేష్, మోహన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మాధవ్, మాజీ సర్పంచ్ రఘు, గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు నిరుపేదలకు మాజీ జడ్పిటిసి వస్త్ర దానం

**తలమడుగు ఫిబ్రవరి 26 సూర్య మేజర్ న్యూస్:**

తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామంలోని శివరాత్రిని పురస్కరించుకొని. శ్రీ రాజరాజేశ్వరి ఆలయం లో రుయ్యాడి గ్రామవాసి మాజీ జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం 250 మంది నిరుపేదలకు కుటుంబ సమేతంగా వస్త్ర దానం చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి గణేష్ రెడ్డి మాట్లాడుతూ ఆలయం గత 27 సంవత్సరం క్రితం నిర్మించుకున్న నాటి నుండి ఆలయంలో తన వంతుగా నిరంతరాయంగా నిరుపేదలకు వస్త్ర దానం చేస్తూ వస్తున్నానని అన్నారు, గ్రామస్తుల సహకారం ఎల్లవేళలా ఇలాగే ఉండాలని,శివానుగ్రహంతో గ్రామం సుభిక్షంగా పాడిపంటలతో ఉండాలని కోరుకుంటున్నాను తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బిట్ల గంగన్న, ప్రకాష్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, రఫిక్, అశోక్, శ్రీనివాస్, గంగారెడ్డి, సాయి,కాంగ్రెస్ మండల కన్వీనర్ కళ్యాణం రాజేశ్వర్, అశోక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అనుమానాస్పద మృతి

**మందమర్రి, ఫిబ్రవరి 26, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీపతి నగర్ కు చెందిన ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితి చెందిన ఘటనపై పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. ఎస్సై కథనం మేరకు పట్టణంలోని శ్రీపతి నగర్ లో నివాసముంటున్న వేల్పుల సురేందర్ (35) ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మృతునికి దాదాపు మూడు సంవత్సరాల క్రితం గుండెకు సంబంధించిన ఆపరేషన్ కాగా, అప్పటినుండి ఇప్పటి వరకు ఆరోగ్యంగానే ఉన్నాడని, మంగళవారం సాయంత్రం మృతుని భార్య తన తల్లిగారింటికి వెళ్ళడంతో మృతుడు శ్రీపతి నగర్ లోని తన ఇంట్లో ఒంటరిగానే ఉన్నాడు. బుధవారం మధ్యాహ్నం సుమారు రెండు గంటల సమయంలో మృతుని ఇంటి ముందు ఉన్న దారిగుండా వెళుతున్న శ్రీపతి నగర్ కు చెందిన సరోజన అనే మహిళ ఇంటిగేటు లోపల బోర్ల బొక్కల పడిపోయి ఉండటాన్ని గమనించి చుట్టుపక్కల వారికి తెలుపడంతో అందరూ చేరుకుని, వెంటనే 108 అంబులెన్స్ కు సమాచారం అందించగా, అక్కడకు చేరుకున్న వైద్య సిబ్బంది పరిశీలించి మృతి చెందినట్లుగా నిర్ధారించారు. మృతుడు హార్ట్ ఎటాక్ వలన గాని, మరే ఇతర కారణం వలన గాని చనిపోయి ఉండవచ్చునని అనుమానం వ్యక్తం చేస్తూ మృతిని భార్య వేల్పుల భాగ్యలక్ష్మి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని, మృతికి కారణాలు తెలియలేదని, శవ పరీక్షలో వాస్తవాలు తెలుస్తాయని ఎస్సై శివనీతి రాజశేఖర్ తెలిపారు.

## మహా శివరాత్రి సందర్భంగా డీసీసీ అధ్యక్షులు ప్రత్యేక పూజలు.

**నిర్మల్ ఫిబ్రవరి 26, సూర్య మేజర్ న్యూస్**

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్మల్ జిల్లా కేంద్రంలోని పురాతన ఓంకారేశ్వర ఆలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావుని మరియు కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారిని శాలువతో సన్మానించారు.దేవదేవుని ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ఇందులో కాంగ్రెస్ నాయకులు కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి ,కొట్టే శేఖర్,లక్కాకుల నరహరి తదితరులు ఉన్నారు.

## 48 గంటల నిబంధన పకడ్బందీగా అమలు చేయాలి - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,ఫిబ్రవరి 26, సూర్య మేజర్ న్యూస్ :**

ఈ నెల 27న మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల శాసనమండలి సభ్యుల ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉన్నందున ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 48 గంటల నిబంధనను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ సభలు, సమావేశాలు, ఊరేగింపులు జరుపకూడదని తెలిపారు. ప్రచార, ప్రసార, ఇతర ఉపకరణాలు, ఇంటింటి సందర్శన, ఇతర ప్రచార కార్యక్రమాలు అన్ని నిబంధనకు లోబడి ఉంటాయని, ఎక్సైజ్ చట్టం ప్రకారం అన్ని పరిమితులు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రచారం, మొబైల్ ఫోన్ల వాడకం, వాహనాలపై ఆయుధాలతో వెళ్లడం, రవాణా కోసం ఉపయోగించే ఏ రకమైన వాహనం ద్వారానైనా ఓటరును ప్రత్యక్షంగా, పరోక్షంగా పోలింగ్ కేంద్రానికి / బయటికి తీసుకువెళ్లే ఏర్పాట్లు చట్టరీత్యా నేరమని తెలిపారు. పోలింగ్ ప్రాంతంలో 5 కంటే ఎక్కువ మంది వ్యక్తులు కలిసి ఉండడాన్ని నిషేధిస్తూ ఆంక్షలు జారీ చేయడం జరిగిందని, 48 గంటల నిబంధన ఈ నెల 27న జరగనున్న పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు అమలులో ఉంటుందని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## వైభవంగా శివ పార్వతుల కల్యాణ మహోత్సవం - భక్తులతో కిక్కిరిసిన శివాలయాలు

**కడెం, ఫిబ్రవరి 26,సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని లింగాపూర్, ఎలాగడప, తదితర గ్రామాలు శివ నామస్మరణతో మారు మోగాయి. ఉదయం నుండి భక్తులు బెల్లల్ ,లింగాపూర్ గోదావరిల వద్ద స్నానాలు ఆచరించి ఆలయాలకు చేరుకుని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా లింగాపూర్ శివాలయంలో శివ పార్వతుల కళ్యాణం అంగరంగవైభవంగా సాగింది. బుదవారం ఆలయంలో ఏర్పాటుచేసిన స్వామి వార్ల కళ్యాణ మహోత్సవానికి భక్తజనం పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఆలయ బ్రహ్మోత్సవాలకు ఆలయాన్ని సుందరంగా విద్యుత్ కాంతులతో అలంకరించారు. బుదవారం బ్రహ్మోత్సవాల సందర్భంగా కల్యాణోత్సవాన్ని వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజ లు నిర్వహించారు. స్వామి వారి కళ్యాణానికి ముందుగా పండితులు పట్టు వస్త్రాలు , తలంబ్రాలు సమర్పిం చారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య భక్తుల శివనామస్మరణలతో కన్నుల పండుగగా కళ్యాణ మహోత్సవం జరిగింది. కళ్యాణ మహోత్సవం తిలకించడానికి మండలంలోని పలు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధ్యక్షులు మదాసు రాజేందర్, ఆలయం కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు. కళ్యాణ మహోత్సవంలో ఆలయ అర్చకులు, నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాత్రి ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి.

## భక్తులకి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశాం - ఆలయం కమిటీ అధ్యక్షులు లిమాదసు రాజేందర్

ఆలయంలో బుదవారం జరిగిన శివ పార్వతుల కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదే విధంగా గురువారం రోజు జరిగే బద్ది పోచమ్మ బోనాల కార్యక్రమంలో కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పోచమ్మ దీవెనలు పొందాలి. ఆలయానికి వచ్చే భక్తులకు గురువారం రోజున మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నాం. ఇట్టి కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనలని కోరుతున్నాం. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఏర్పాటులు పూర్తి చేశాం.

## జాతరలో తప్పిన ఇద్దరి చిన్నారులను తల్లిదండ్రులకు అప్పగించిన వాంకిడి పోలీసులు

**వాంకిడి ఫిబ్రవరి 26సూర్య మేజర్ న్యూస్**

జాతరలో ఆడుకుంటూ కనిపించకుండా పోయిన ఇద్దరి చిన్నారులను వాంకిడి పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. వాంకిడి శివాలయానికి వచ్చిన భక్తులు ఆలయంలో పూజలు చేసుకొని సరదగా జాతరలో తిరుగుతున్న తల్లిదండ్రుల వద్ద నుండి ఇద్దరు చిన్నారులు తప్పి పోవడంతో స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో జాతరలో విధులు నిర్వహిస్తున్న వాంకిడి పోలీసులు ఇద్దరు చిన్నారి వివరాలను తెలుసుకొని చిన్నారులను గుర్తించి వారి తల్లి దండ్రులకు అప్పగించారు. దీంతో చిన్నారుల తల్లి దండ్రులు,స్థానికులు వాంకిడి పోలీసులకు అభినందనలు తెలిపారు.

## అక్రమ మద్యం నిల్వలు సీజ్ ,కేసు నమోదు

**కాగజ్ నగర్ ,ఫిబ్రవరి 26, సూర్య మేజర్ న్యూస్**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం గూడెం



గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ను అతిక్రమించి భారీ మొత్తంలో విక్రయిస్తున్న మద్యం పట్టివేత.స్వాధీనం చేసుకున్న మద్యం విలువ సుమారు 21 లక్షల 50 వేల రూపాయలు ఉంటుందని సమావేశంలో వెల్లడించిన కాగజ్నగర్ డిఎస్పి రామానుజం.కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం గూడెం గ్రామం నందు భారీ మొత్తంలో పోలీసులు మద్యం స్వాధీన పరుచుకున్నారు. కాగజ్ నగర్ డిఎస్పి రామానుజం.నమ్మదగిన సమాచారం మేరకు కాగజ్నగర్ డి.ఎస్.పి బి.రామానుజం పర్యవేక్షణలో కౌటాల సిఐ ముత్యం రమేష్, చింతలమానేపల్లి ఎస్ఐ నరేష్ , బెజ్జూర్ ఎస్ఐ కె ప్రవీణ్ , కౌటల ఎస్ఐ ఎన్ మధుకర్‌లు గూడెం గ్రామంలో తనిఖీ చేయగా గూడెం గ్రామంలో గల శ్రీనిధి వైన్ షాప్ ఓనర్ అయిన కోడిప్యాక సత్యనారాయణ,సంతోష్ అనే వ్యక్తి, ప్రస్తుతం తెలంగాణలో ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ ఉన్నందున కోడ్ నిబంధనల ప్రకారం వైన్ షాప్ బంధు ఉండడంవల్ల, తను వైన్ షాప్ కోసం తెచ్చిన మద్యమును అక్రమంగా వైన్ షాప్ పక్క రూములో నిల్వ ఉంచి తన షాపులో పనిచేస్తున్న వ్యక్తి అయిన గూడెం గ్రామంకు చెందిన కంపరి అంజన్న తో నిబంధనలను అతిక్రమించి మద్యాన్ని అమ్ముతుండగా పట్టుకోవడం జరిగింది, పంచుల సమక్షంలో మద్యాన్ని సీజ్ చేసి అతని దగ్గర మొత్తం ఇరవైలక్షల ఇరువై నాలుగు వేల నూట అరువై (2024160 /-) రూపాయలు విలువ గల మద్యం స్వాదినం చేసుకోవడం జరిగినది మరియు అదే గ్రామానికి చెందిన మరో ముగ్గురు వ్యక్తులు, రామగిరి. శంకర్ వద్ద 98,400 /- రూపాయల విలువ ,కుశతురివారి ఆకాశ వద్ద 19,200 /-రూపాయల విలువ గల మద్యం,సంతోష్ జైస్వాల్ వద్ద 9,130 /- రూపాయల విలువ గల మద్యం స్వాదినం చేసుకోవడం జరిగినది. మొత్తం గ్రామంలో 21,50,890 /- రూపాయల మద్యం స్వాధీనం చేసుకొన్నారు. ప్రస్తుతం ఎలక్షన్ కోడ్ అమల్లో ఉండగా అక్రమ లాభార్జన కొరకు మద్యం అమ్మిన వ్యక్తులు , మద్యం షాప్ ఓనర్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయనైనది, ఎవరైనా ఎలక్షన్ నిబంధనలను అతిక్రమించి ఇలాంటి చర్యలకు పాల్పడితే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని. ఇంతటి భారీ మద్యంను స్వాధీనపర్చుకోవడంలో పాల్గొన్న పోలీస్ సిబ్బంది అయిన ఏఎస్ఐ మను, కానిస్టేబుల్స్ విజయ్,విజయ్, తిరుపతి , హెడ్ కానిస్టేబుల్స్ దినకర్,మహేష్ , ఆనంద్,టీజీఎస్పి సిబ్బందిని, పోలీస్ అధికారులను ఎస్పీ ,డిఎస్పీ అభినందించినారు.

## నేడే ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు

**లక్షణచందా, ఫిబ్రవరి26,సూర్య మేజర్ న్యూస్.**

లక్షణ చందా మండల కేంద్రంలో నేడు ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు ఎలక్షన్ ఆఫీసర్ లచ్చిరాం తెలిపారు. మండలంలో 639 గ్రాడ్యుయేట్స్, 46 టీచర్స్ ఓట్లు ఉన్నట్లు, ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

## పాస్టర్ నలకుర్తి సుధాకర్ కు పాస్టర్ ఫెలోషిప్ ఎగ్జిక్యూటివ్ కమిటీకి ఎలాంటి సంబంధం లేదు

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 26, సూర్య మేజర్ న్యూస్.**

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలోని ఏపోస్టల్ చర్చి ప్రాంగణంలో పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు 2025 సంవత్సరం కి గాను పాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ గా నియమితులైన కర్మెల్ చర్చ్ పాస్టర్ నలకుర్తి సుధాకర్ తన చర్చ్ సంబంధించిన భార్యాభర్తల విషయంలో జోక్యం చేసుకొని విడాకులకు దారి తీసేలా ప్రయత్నం చేస్తున్నారని బాధితురాలు పాస్టర్ ఫెలోషిప్ సభ్యులకు ఫిర్యాదు చేయడం జరిగింది. విచారణ నిమిత్తం ఫెలోషిప్ సభ్యులు సుధాకర్ పాస్టర్ ని పిలువగా తను రాలేదు ఈ విషయాన్ని ఆరా తీయగా బాధితురాలు తన దగ్గర ఉన్న సాక్ష్యాలను బట్టి సుధాకర్ పాస్టర్ ప్రమేయం ఉంది అని తెలిసింది.బాధ్యతగల పదవిలో ఉండి ఇటువంటి అబద్ధపు సాక్ష్యాలు కోర్టులో చెప్పినట్టు కమిటీకి రుజువయినందున కమిటీ సభ్యుల నిర్ణయం మేరకు పదవిలో నుండి తొలగిస్తున్నామని పాస్టర్ ఫెలోషిప్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు ప్రెస్ సమావేశం ఏర్పాటు చేసి ఈ విషయాన్ని తెలియజేశారు ఇకనుండి ఈ కేసు విషయంలో గానీ పాస్టర్ ఎన్ సుధాకర్ వ్యక్తిగత విషయాల్లోగాని పాస్టర్ ఫెలోషిప్ ఎగ్జిక్యూటివ్ కమిటీకి ఎలాంటి సంబంధం లేదని మీడియా ముఖంగా వారు తెలియజేశారు.